THE EDUCATION STATE

EARLY CHILDHOOD

# స్థిత్యంతరం: పాఠశాల విద్య శుభారంభం కోసం

## కుటుంబాల కోసం సమాచార పత్రం

**ఈ సంవత్సరముతో మీ పిల్లలు పాఠశాల విద్యను ప్రారంభిస్తున్నందున మీరు మరియు మీ పిల్లలు అందుకు తగిన్నట్లుగా సన్నాహం కావాలి. పాఠశాల విద్యను ప్రారంభించడం అనేది ఒక సవాలుగా, అదే సమయంలో ఎంతో ఉత్సాహభరితంగా ఉండవచ్చు. ఈ సమాచార పత్రంలో మీ చిన్నారి శైశవ దశ శిక్షణ కార్యక్రమానికి సంబంధించి మీకు మరియు మీ చిన్నారికి పాఠశాల విద్యాభ్యాస స్థిత్యంతర దశలో సహాయపడే కొంత సమాచారం అందించబడి ఉంటుంది.**

మీ పిల్లలు జీవితంలో ఇప్పటికే అనేక చిన్న మరియు పెద్ద మార్పులను ఎదుర్కొని ఉంటారు. మీ పిల్లలు కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు లేదా చాలా తక్కువసార్లు సందర్శించినప్పుడు (ఉదాహరణకు, మీరు సెలవులకు వెళ్లినప్పుడు, పిల్లల శైశవ దశ శిక్షణకు లేదా కిండర్‌గార్టెన్‌కు పంపడం ప్రారంభించినప్పుడు, క్రీడా శిక్షణ కేంద్రాలకు పంపినప్పుడు, అలాగే నిత్యకృత్యాలు కాకుండా కొత్తగా ఏదైనా చేసినప్పుడు) మీ పిల్లలు కొత్త పరిస్థితులకు ఎలా ప్రతిస్పందిస్తారో మరియు వారికి ఏవిధమైన సహాయం అందించాల్సి ఉంటుందో తెలియజేస్తుంది.

### పాఠశాలకు సానుకూలమైన ప్రారంభం ఎందుకు ముఖ్యం?

పాఠశాలకు సానుకూలమైన ప్రారంభం అనేది స్థిత్యంతరం సమయంలో మరియు అంతకన్నా ఎక్కువ వాటిలో మీ పిల్లలకు మెరుగైన విద్య మరియు శ్రేయస్కరమైన విషయాలను అందిస్తుంది. ఇది మీ పిల్లల శిక్షణ మరియు అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో సహాయపడుతుంది మరియు వారు సురక్షితంగా, ధైర్యంగా నలుగరితో కలవడానికి మరియు బుద్ధికుశలతతో వ్యవహరించడానికి ఉపకరిస్తుంది.

### మీ పిల్లల పేరు పాఠశాలలో నమోదు చేయడం

అనేక ప్రాథమిక పాఠశాలలు పిల్లలు పాఠశాల విద్యను ప్రారంభించడానికి ఒక సంవత్సరం ముందు వారి నమోదు ప్రక్రియను మే నెలలో ప్రారంభిస్తారు. మీరు పిల్లల పేరును పాఠశాలలో నమోదు చేసినప్పుడు, మీరు పాఠశాల ప్రోగ్రామ్‌లు మరియు కార్యాచరణల స్థిత్యంతరాల ద్వారా పాఠశాల గురించి తెలుసుకోవడానికి మరిన్ని అవకాశాలను పెంచుకోవచ్చు. అత్యంత ప్రభావితమైన స్థిత్యంతరాలు సంవత్సరం ముగింపులోపు మరియు పాఠశాల ప్రారంభమైన మొదటి కొన్ని రోజులలో బాగా విస్తృతంగా జరుగుతాయి.

### స్థిత్యంతర దశలో పాఠశాల ప్రోగ్రామ్‌లు మరియు కార్యాచరణల ఉపయోగం

పాఠశాల విద్యకు వెళ్లబోయే దశలో స్థిత్యంతర ప్రోగ్రామ్‌లు మరియు కార్యాచరణలలో పాల్గొనడం వలన అవి మీకు మరియు మీ పిల్లలకు పాఠశాల ఎలా ఉంటుంది అని బాగా అర్థం చేసుకోవడంలో మరియు పాఠశాలకు హాజరయ్యే వేరే పిల్లలు మరియు కుటుంబంతో స్నేహబంధాన్ని పెంపొందించుకోవడంలో సహాయపడతాయి.

## స్థిత్యంతర అభ్యసన మరియు అభివృద్ధి ప్రకటన

మీ పిల్లల ఉపాధ్యాయులు స్థిత్యంతర అభ్యసన మరియు అభివృద్ధి నివేదికను (స్థిత్యంతర నివేదిక) అందజేస్తారు. ఈ నివేదికలో మీ పిల్లల అభిరుచులు, నైపుణ్యాలు మరియు వారి సామర్థ్యాలు గురించి క్లుప్తంగా వివరించబడుతుంది. ఆ వివరాలు ఆ పిల్లల వ్యక్తిగత ఇష్టాయిష్టాలు మరియు వారి కోసం అనుసరించాల్సిన బోధన వ్యూహాల గురించి కూడా తెలియజేస్తాయి, కావున మీ పిల్లల పాఠశాల సిబ్బంది మరియు సన్నాహక ఉపాధ్యాయులు మీ పిల్లల గురించి తెలుసుకొని తదనుగుణంగా శిక్షణ మరియు బోధన ప్రోగ్రామ్‌ల ఏర్పాటు చేస్తారు.

మీరు మీ పిల్లలను పాఠశాల వేళల తర్వాత పిల్లల శిక్షణ వహించే కేంద్రాలకు (OSHC) పంపించాలనుకుంటే, స్థిత్యంతర నివేదిక OSHC కేంద్రానికి కూడా అందజేయబడుతుంది. స్థిత్యంతర నివేదిక మీ పిల్లల ఆసక్తులను బట్టి OSHC అధ్యాపకులు బోధించడానికి మరియు శైశవ దశ శిక్షణ కేంద్రం, పాఠశాల మరియు OSHC స్థిత్యంతర దశల్లో వారి విద్య నిరాటంకంగా కొనసాగేందుకు సహాయపడుతుంది.

మీ పిల్లలు పాఠశాల విద్యను ప్రారంభించేటప్పుడు, వారి మానసిక పరిణతి అర్థం చేసుకునేందుకు, తదనుగుణంగా మీ పిల్లలకు బోధన చేసేందుకు ఈ స్థిత్యంతర ప్రకటన సహాయపడుతుంది. మీకు మీ పిల్లల స్థిత్యంతర నివేదిక పూరించబడిన కాపీ అందించబడుతుంది.

మీ పిల్లల స్థిత్యంతర నివేదికలో మీ పిల్లల పేర్లు, పుట్టినరోజు మరియు ఫోటో అలాగే మీ పేరు మరియు సంప్రదింపు వివరాలతో సహా మీ పిల్లల వ్యక్తిగత సమాచారం కొంత ఉంటుంది. ఇందులో సందర్భానుసారంగా మీ పిల్లలకు బోధన చేసిన ఇతర శైశవ దశ శిక్షకుల పేర్లు మరియు సంప్రదింపు వివరాలు కూడా ఉండవచ్చు.

సాధారణంగా స్థిత్యంతర నివేదికలను 4వ టర్మ్‌లో వ్రాస్తుంటారు, కానీ మీ పిల్లలలో మానసిక పరిణితి వయస్సుకు తగినట్లుగా లేకుంటే లేదా బుద్ధిమాంద్యం ఉంటే, మీ పిల్లల శైశవ దశ అధ్యాపకులు మీకు మరియు మీ పిల్లల కోసం ఎంచుకున్న పాఠశాలకు వారి కోసం ప్రత్యేకంగా

VICTORIA State Government | Education and Training

EARLY CHILDHOOD

తీసుకోవాల్సిన శ్రద్ధకు సంబంధించిన సమాచారంతో స్థిత్యంతర నివేదికను జూన్/జులై మధ్యలోనే వ్రాయవచ్చు.

మీ పిల్లల గురించి మీకు బాగా తెలుసు, కనుక మీ సహకారం నివేదికకు ఎంతో విలువైనది. మీరు స్థిత్యంతర నివేదికలోని ఒక భాగం పూర్తి చేయవలసి ఉంటుంది. ఈ స్థిత్యంతర నివేదికలోని భాగం పూర్తి చేయడం వలన మీకు మరియు మీ పిల్లలకు ఏ విధంగా సహాయపడాలో తెలుసుకోవడంలో పాఠశాల వారికి సహాయపడుతుంది. తద్వారా మీ పిల్లల పాఠశాల విద్య సంతోషంగా సాగేలా చేయవచ్చు.

అలాగే మీ పిల్లలు పూర్తి చేయవలసిన విభాగం కూడా ఉంది (పెద్దల సహాయంతో, అనగా మీ ఆధ్వర్యంలో లేదా మీ చిన్నారి శైశవ దశ ఉపాధ్యాయుల సహాయంతో). సాధారణంగా ఈ విభాగంలో మీ పిల్లలకు పాఠశాల పట్ల ఎలాంటి ఉత్సాహం ఉంది మరియు పాఠశాల విద్య గురించి వారు ఏమి ఆలోచిస్తున్నారు వంటి వాటి గురించిన చిత్రీకరణ మరియు రికార్డులు ఉంటాయి.

## మీ పిల్లల పాఠశాల సిబ్బందితో ఏ విధంగా సమాచారం పంచుకోబడుతుంది

2018వ సంవత్సరం నుండి, స్థిత్యంతర *Insight Assessment Platform*లో (మూల్యాంకన సాధనాలు/ఉపకరణాలను కలిగి ఉండే ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్) హోస్ట్ చేయబడిన ఆన్‌లైన్ సాధనాన్ని ఉపయోగించి పూరించబడుతుంది, పంచుకోబడుతుంది మరియు నిల్వ చేయబడుతుంది. *Insight Assessment Platform* లో హోస్ట్ చేయబడిన మొత్తం సమాచారం ఆస్ట్రేలియాలో సురక్షితంగా నిల్వ చేయబడి ఉంటుంది.

*Insight Assessment Platform* ఇప్పటికే అన్ని విక్టోరియా ప్రభుత్వ పాఠశాలలో ఉపయోగంలో ఉంది మరియు దీని సహాయంతో మీ పిల్లల శిక్షణ మరియు అభివృద్ధి కోసం పాఠశాలలు స్థిరంగా నిలిచిపోయే నివేదికలను రూపొందిస్తున్నాయి. కొన్ని క్యాథలిక్ మరియు స్వతంత్ర పాఠశాలలు కూడా మీ పిల్లల స్థిత్యంతర నివేదికను *Insight Assessment Platform* ద్వారా స్వీకరించవచ్చు లేదా మీ పిల్లల శైశవ దశ శిక్షణ కేంద్రం నుండి కాగితంపై వ్రాసిన లేదా కంప్యూటర్‌లో టైప్ చేసిన కాపీని స్వీకరించవచ్చు.

విద్య మరియు శిక్షణ శాఖ (శాఖ) తమ విధులు కొన్నింటిని ఒప్పంద రూపంలో బయటి సంస్థలకు అప్పగిస్తుంటాయి. ఇలాంటి సందర్భాల్లో, ఒప్పంద ప్రక్రియలో భాగంగా శాఖ వారు డేటా భద్రత ప్రమాణాలు పాటించాల్సి ఉంటుంది. *Insight Assessment Platform* అనేది శాఖ సమాచార గోప్యతా విధానానికి www.education.vic.gov.au/Pages/privacypolicy అనుగుణంగా ఉందో లేదో నిశ్చయించడానికి గోప్యత ప్రభావ మూల్యాంకనం కూడా నిర్వహించింది.

స్థిత్యంతర నివేదికల నుండి పొందే సమాచారం మరియు కొన్ని పాఠశాలల నమోదు డేటా పర్యవేక్షణ మరియు పరిశోధన ప్రయోజనాల కోసం శాఖ ద్వారా ఉపయోగించబడవచ్చు. ఈ సమాచారం గణాంక రూపంలో (ఉదా. సంఖ్యలు మరియు గ్రాఫ్‌లు) ప్రదర్శించబడుతుంది మరియు ఏ చిన్నారి పేరు పేర్కొనబడదు.

*Insight Assessment Platform* గురించి మరింత సమాచారం కోసం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ కేంద్రాన్ని psts@edumail.vic.gov.au లో సంప్రదించండి.

## మరింత సమాచారం కోసం

దయచేసి www.education.vic.gov.au/transitiontoschool సందర్శించండి

ఈ పత్రం వివిధ భాషలలో అనువదించబడింది, అవి www.education.vic.gov.au/transitiontoschool లో అందుబాటులో ఉన్నాయి.